# శ్రీ రమణ జ్యోతి
# Sri Ramana Jyothi

ఫిబ్రవరి 2017
February 2017

ఈ సంచికలో ...
IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | సీతంరాజు వెంకట రాజేశ్వర్ | 3 |
| 2. | కె.యస్.గారి 38వ ప్రవచనం | తాడిమేటి సత్యనారాయణ | 5 |
| 3. | శ్రీ శంకరాచార్య | పింగళి సూర్యసుందరం | 11 |
| 4. | భగవాన్ పాదసన్నిధిలో | జి. శ్రీహరి రావు | 21 |
| 5. | రామయోగి | పామరాజు వెంకట లావణ్య రావు | 18 |
| 6. | కె.ఎస్.గారు | గిద్దలూరు జయలక్ష్మి | 25 |
| 7. | మోక్షం | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 21 |
| 8. | కల్యాణగీతం | పామరాజు వెంకట లావణ్య రావు | 18 |
| 8. | **The Genesis and Evolution of Puja** | N.A. Mohan Rao | 34 |
| 9. | **A *jnani* sees no differences** | Dr. K. Subramanian | 38 |
| 10. | **Look Within** | Sneha Chowdhury | 40 |
| 11. | **Vishvacharya - Preceptor ..** | V. Krithivasan | 41 |
| 12. | **Why are you afraid?** | Vimal Balasubrahmanyan | 45 |
| 13. | **Mind, Chidabhasa, Ego...** | D. Samarender Reddy | 47 |
| 14. | **Happiness Within** | M.D. Sagane | 48 |
| 15. | **A Disciple is moulded to perfection** | | 49 |
| 16. | **Book Review** | | 50 |

**శ్రీరమణజ్యోతి వ్యవస్థాపకులు : శ్రీ డా. కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరమణకేంద్రం)**

**Editorial Board:** Telugu: **S.V. Rajeswar, P.V. Lavanya Rao, K. Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

## జనవరి, 2017 లో శ్రీ రమణకేంద్రంలో కార్యక్రమాలు

సత్సంగం: ప్రతి ఆదివారం ఉ॥ 9.00 నుండి 11.00వరకు
జనవరి 11, బుధవారం: డా॥ కే.ఎస్. గారి 19వ సంస్మరణ సభ సా॥ 6 నుండి 8 వరకు
జనవరి 12, గురువారం: పునర్వసు
**జనవరి 15 ఆదివారం: భగవాన్ శ్రీరమణ మహర్షి 137వ జయంతి మహోత్సవం ఉ॥ 9.00 నుండి**

# సంపాదకీయం

యోగవాశిష్టములో బ్రహ్మర్షి వశిష్టుల వారు శ్రీరామునితో ఇలా అంటారు.

**నాహం బ్రహ్మేతి సంకల్పాత్సుధృఢాద్భధ్యత్ మనః ॥**

**సర్వం బ్రహ్మేతి సంకల్పాత్సుధృఢాన్ముచ్యత్ మనః ॥** (3-114-23)

భావము: "నేను బ్రహ్మను కాను" అన్న ధృఢ సంకల్పము వలన మనస్సు బద్ధమంత్రముగా "నేను బ్రహ్మమే" అను ధృఢ సంకల్పము వలన, మనస్సు ముక్తమవుతుంది.

భావనలు, ఆలోచనలే బంధము, అవి అంతమొందడమే మోక్షము. అందువలన, వాని నుండి విముక్తడవయి చేయవలసిన దానిని యాదృచ్ఛికముగా (అప్రయత్నముగా) చేయుము.

ఆలోచన లేక భావన ఆకాశము నందు నీలిమను "చూచు" విధముగా, మనస్సు గూడా ప్రపంచమును సత్యముగా చూస్తుంది. ఆకాశము నందు నైల్యము లేదు ఒక హద్దును దాటి చూడని నేత్రేంద్రియము యొక్క అసమర్థతయే నైల్యముగా అగుపిస్తుంది. అదే విధముగా, ప్రపంచాకారమును దర్శించునది ఆలోచనా పరిమితియే, రామా, ఓ ప్రపంచ దర్శనము ప్రపంచాకారము) దాని భావననే (ప్రపంచ భావననే) మనస్సు నందు మరల ఆవిర్భవింపనీయ కుండుటయే శ్రేష్ఠతరము)

"నేను నష్టపోయితిని" అని ఆలోచించుట వలన వ్యక్తి దుఃఖమును పొందుతాడు. "నేను జాగరూకుడను" అని ఆలోచించుట వలన వ్యక్తి ఆనందము వైపు పోతాడు.

మనస్సు నిరంతరము భ్రాంతముల లేక మూఢము లయిన భావనలలో ఉంటేలప్పుడు భ్రాంతమవుతుంది. ఆ మనస్సే

నిరంతరము జ్ఞాన వంతములు, ఉదారములునగు భావనలలో ఉండే టప4డు అది జ్ఞానవంతముగా ఉంటుంది. అజ్ఞాన భావన మనస్సులో నిలిచియున్నప్పుడు, అజ్ఞానము ధృఢముగా నెలకొంటుంది. కానీ ఆత్మ అను భవగోచరమయినప్పుడు ఈ అజ్ఞానము లయిస్తుంది (కరిగి పోతుంది) అంతేగాక, మనస్సు సాధింపగోరు దాని కొరకు ఇంద్రియములు తమ సర్వశక్తులతో గట్టిగా ప్రయత్నిస్తాయి.

దీనిని భగవాన్ తమ 3 జూన్, 1936 సంభాషణములో వివరించారు.

ముక్తి ఎవరికి కావాలే? ప్రతివానికీ సౌఖ్యం పైన్నే గురి; అది గూడా ఇంద్రియ తృప్తి మూలాన, ఒకరు అడిగిన ప్రశ్నకు బదులుగా గురువు (మహర్షి) "నీవన్నదే సరి. ఇంద్రియ తృప్తి యొసగే సౌఖ్యం, ముక్తి సుఖంతో సమానమే. అట్టి యోచనం కావలెనన్న కోరిక (ముముక్షు) సాధనా చతుష్టయంలో ఒకటి గదా. అది అన్ని పద్ధతులకూ సమానమే. కాబట్టి ఆత్మ జ్ఞానానికందరూ అర్హులే' అన్నారు.

నిజానికి యోగ సూత్రాదుల్లో విధించిన అర్హతలన్నింటిలో పూర్వ ప్రజ్ఞ కలవాడు ఒక్కడైన ఉంటాడో, ఉండడో కాని అంత మాత్రానికి జ్ఞానాభ్యాసాన్ని మానరాదు.

తాను ఆత్మయన్నది ప్రతివాని అనుభవమే. కాని వాడది గుర్తింపక దేహమే తానని బాధపడతాడు. ఇది ఎంత విడ్డూరం! ఆత్మయే తాను; అలాంటప్పుడు ఆత్మలోనే స్థితుడై, బాధలన్నీ ఏల పరిహరింపదు.

కాబట్టి ప్రతి మానవుడు తన మనస్సును సద్భావనలతో నింపుకొని, దానిని ధ్యాన మార్గములో నిరంతరము ఉంచుట వలన తాను ఆత్మనను ఎరుకను పొందగలడు. ఆ ఎరుక అతని జన్మరాహిత్యానికి దారి తీస్తుంది.

- సీతంరాజు రాజేశ్వర్

# గురువే దైవము

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 38వ ప్రవచనం

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

తలిదండ్రులు వారి సంతానాన్ని ఎంతో ప్రేమిస్తారు. పిల్లలు సాధారణంగా ఆ వాత్సల్యాన్ని అర్థం చేసుకోరు. పైగా అది తలిదండ్రుల ధర్మమే కదా యని సరిపెట్టుకొంటారు. ప్రకృతి నైజమేమంటే, ఆ ప్లిలలే పెద్దవారయి, వివాహం చేసుకొని, వారు తలిదండ్రులయినపుడే ఆ పుత్ర వాత్సల్యం అంటే ఏమిటో గ్రహించగలరు. ఇది ప్రతి ఒక్కరి అనుభవం కూడా. బిడ్డలు తలిదండ్రులపై ఎదురుతిరిగినా సరే తలిదండ్రులు ఆగ్రహించరు. పైపెచ్చు పిల్లలు బాగుండాలని కోరుతారు. పెద్దవారు మాత్రం పిల్లల నుండి ఏదీ ఆశించరు. ఇది సహజమైన ప్రవృత్తి. ఒక్కొక్కసారి పిల్లలను ఎందుకు అభిమానించి, ప్రేమించాలి? అని ప్రశ్న ఉదయించవచ్చు. అయినా మనిషి యొక్క హృదయంలో ఏదో ఒక మూల ఆ పుత్ర వాత్సల్యం వుంటూనే వుంటుంది. సంతానం యొక్క సుఖ సంతోషాలను కోరుతూనే ఉంటారు. సంతానం ఎంద పెద్ద అయినా, ఎక్కడున్నా వారి సుఖాన్నే కోరుతారు. వారందరూ క్షేమంగా ఉండాలనే ప్రార్థిస్తారు. ఆలోచించి చూస్తే ఇది సబబేనా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. నలభై లేదా ఏభయ్యోపడిలో వున్న సంతానం పై ఇంతటి మమకారమా. ఇంత వాత్సల్యమా? అనిపించవచ్చు. ఇది మానవ సహజం. అదే నియతి. సంతానం తమ తలిదండ్రులను జ్ఞాపకం చేసుకొన్నా, లేకపోయినా, తగిన గౌరవ మర్యాదలతో చూసుకొన్నా, లేకపోయినా తలిదండ్రులు మాత్రం వారి క్షేమాన్నే కోరుతారు.

మనం గురువును తలచుకొంటాము. అలాగే గురువు మనలను గురించి తలచుకొంటారాయని ఆలోచిస్తాము. గురువులకు ఎందరో శిష్యులుంటారు. ఒకనికి పదిమంది సంతానం ఉండొచ్చు. విచిత్రమే

మంటే అందులో ఎవరు చదువుకొనక, ఉద్యోగము లేక పేదరికంతో బాధపడుతున్నారో వాని గురించే తలిదండ్రులు ఆలోచిస్తారు. అట్లాగే గురువు కూడా శిష్యుల గురించి ఆలోచిస్తారా? ఎంత పని ఒత్తిడి ఉన్నా పిల్లలను మరచిపోము, తల్లి పనిలో మునిగి ఉన్నా దృష్టి కొంత ఆడు కొంటున్న పసిబిడ్డపై ఉంటుంది. పిల్లవాని ఏడుపు విన్నంత మాత్రాన తల్లి తల్లడిల్లి పరుగున వెళ్లి వానిని అక్కున చేర్చుకొంటుంది. ఇది పిల్లలు పెద్దవారయితేనేగాని అర్థం కాదు. తలిదండ్రులకే ఇంత ప్రేమ అయితే గురువులకు ఎంతుండాలో మరి! అది మాటల కతీతము. గురువు యొక్క మహిమను అర్థం చేసుకోవటం కష్టమని శ్రీరమనులు అంటారు. గుర్వనుగ్రహాన్ని వర్ణించలేము. అది మాటలకు, ఆలోచనలకు అతీతము. మనం ఊహించని రీతిలో గురువు మనలను కాపాడుతూంటారు. గురువే దైవమని చివరకు నమ్ముతాము. గురువు మనకు లభించారంటే అది మన కృషి వల్ల కాదు. అది కేవలం భగవత్కృప వలనే. ఒకమారు ఒకరిని గురువుగా స్వీకరించినది మొదలు వారికి శరణొందవలసినదే. అందు ఎట్టి సందేహాలు, ప్రశ్న లుండరాదు.

భగవంతుని కృప వలన శరణాగతి చెందితే, వారు జీవితాన్ని ఎదుర్కొనడానికి తగినంత శక్తిని ప్రసాదిస్తాఉ. సమస్యలను సంతోషంతో, ధైర్యంతో ఎదుర్కోగలుగుతాము. సమస్యలు లేకుండా ఎవరూ ఉండరు. గురువే మనకు ఆ సమస్యలను ఇచ్చారనే నమ్మకం కల్గుతుంది. ఎట్టి మానసిక ఇబ్బందులు లేక వాటి నెదుర్కొంటాము. ఒక్కోసారి సందేహాలు కల్గుతాయి. అనుమానాలు వస్తాయి. ఏమైనా మనం మానవ మాత్రులమే కదా! అపనమ్మకం కలగవచ్చు. అప్పుడు మనం మాత్రం గురువుని ప్రార్థించాలి. ఏమని? గురువుపై నమ్మకం దృఢపడాలని.

స్వామి వివేకానంద ఒక మహాపురుషుడు. ప్రతి ఒక్కరిని ''మీరు భగవంతుని చూశారా?'' అని ప్రశ్నించేవారు. వారందరూ లేదని

జవాబిచ్చే వారు. ''కాని వేదాలు, మరి ఇతర గ్రంథాలు చదివాము కదా, మీరన్నది నిజం కాదు. అయినా మీరు ఎప్పుడైనా భగవంతుని అనుభవపూర్వకంగా గ్రహించారా?'' అని వివేకానందులు అడిగారు. వారు లేదన్నారు. చూడలేదన్నారు. కాని కొన్ని అనుభవాలు కల్గినాయి. దాని ద్వారా భగవంతుడున్నాడనే నమ్మకం కల్గింది అన్నారు. వివేకానందులు విద్యావంతులు, భగవంతునిపై నమ్మకం లేనివారు, చివరగా శ్రీరామకృష్ణులను దర్శించారు. అందరినీ అడిగినట్లే వారినీ ప్రశ్నించడానికి వెళ్లారు. ''మీరు భగవంతుని చూశారా?'' అని సూటిగా ప్రశ్నించారు. శ్రీరామకృష్ణులు వివేకానందుని దగ్గరకు రమ్మని పిలిచి అతని వీపుపై చేతితో నిమిరారు. వివేకానందులు తనకు స్పృహ పోయిందని చెప్పారు. అది చాలు. మళ్లీ స్పృహ రాగానే భగవంతుడున్నాడా లేదా అనే ప్రశ్నను మళ్లీ అడుగలేదు. కారనం శ్రీరామకృష్ణులే వివేకానందునుకి ఒక అనుభూతిని కలుగజేసారు. భగవంతుని ఉనికి గురించి ఏమీ మాట్లాడకుండా. అదే వివేకానందుని జీవితంలో ఒక మలుపు. కొన్ని విసయాలు శ్రీ వివేకానందుల వారిని గురించి మనం తెలుసుకోవాలి. ఆయన ఉద్యోగం కొరకు వెదకుచున్నాడు. కుటుంబం కష్టాలలో ఉన్నది. ఒకమారు శ్రీరామకృష్ణుని దర్శించి ''మీకేం కావాలో అంతా కాళీమాత ఇస్తుందని మీరు చెప్పారే! నాకు కొంత ధనం ఇమ్మని మీరు ఆమెను ఎందుకు అడగకూడదు?'' అని అడిగారు వివేకానందులు. ''నాకు ధనం మీద మక్కువ లేదు. కాని నా కుటుంబాన్ని నేను పోషించాలి'' అన్నారు వివేకానందులు. శ్రీరామకృష్ణ గారు ''సరే రెండురోజుల తర్వాత ప్రస్తుతం నీకు కావలసినంత ధనం నీ కుటుంబ పోషణార్థం లభిస్తుంది'' అని అన్నారు. వివేకానందుని జీవితమంతా ప్రయాశలే. ఇంటి మెట్లపై కూర్చొనేవారు. అన్నిటిపై నమ్మకాన్ని కోల్పోయారు. కొన్ని సంవత్సరాలనంతరం ఆయన స్వామి అయినపుడు పేరు ప్రతిష్ఠలు గడించారు. వారి పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా విస్తరించాయి. వారిని ఎంతో గౌరవించారు అందరూ.

శ్రీరామకృష్ణులు బోధలను వూరూరా తిరిగి ప్రచారం చేశారు.

ఒకసారి రైలుబండి మారవలసి వచ్చింది మరొక నగరానికి వెళ్లడానికి. ఆ రోజుల్లో సన్యాసులు డబ్బులు ముట్టుకొనే వారు కాదు. డబ్బుకు బదులు టిక్కెట్టు కొని ఇచ్చేవారు. దారిలో భుజించడానికి ఫలము లిచ్చేవారు. అట్టి ఆయనకు ఒకనాడు విపరీతమైన ఆకలి దాహం కల్గినాయి. ఈ వివేకానందుల గొప్పదనాన్ని మనందరకూ తెలియ టానికే ఈ సంఘటన జరిగింది. రైలు బండిలో శ్రీ వివేకానందుని ఎదురుగా ఒక వ్యాపారవేత్త కూర్చొని ఉన్నాడు. ఆయనకు సన్యాసు లంటే అంత అసహ్యం చిరాకు. ఆ వ్యాపారవేత్త వివేకానందులను చూసి "మీరందరూ ఈ సమాజానికి చీడపురుగుల వంటివారు. ఒకరి మీద ఆధారపడి అడుక్కొని బ్రతికేవారు. ఈ దేశపు అమాయక ప్రజలం దరినీ మోసగిస్తారు" అని చాలా కఠినంగా మాట్లాడారు. వివేకానందుల మనస్సు చివుక్కుమంది. "ఓ మాతా! నన్ను ఎందుకు ఈ స్థితికి నెట్టావు?" అని పల్కి బండి మారడానికి దిగారు. అదే స్టేషనులో వ్యాపారవేత్త కూడా దిగారు. వివేకానందులు వెళ్లే నగరానికే వ్యాపారవేత్త కూడా వెళ్తున్నారు. స్టేషనులో ఒక గోడకు ఆనుకొని కూర్చొన్నారు వివేకా నందులు. వారి ప్రక్కనే వ్యాపారవేత్త కూడా కూర్చొని వివేకానందుని తూలనాడారు. ఆనాడు ఎండ చాలా తీవ్రంగా ఉంది. "ఎందుకు ఇలా జరిగింది? ఈ పరిస్థితి కలగడానికి నేనేమి చేశాను?" అని వాపోయారు. ఆకలిగా వుంది. కాని చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. ఆ క్షణంలో ఎవరో ఒక అపరిచితుడు అక్కడకు వచ్చి అటునిటు చూసి ఒక చాప వివేకానందుల ముందు పరిచారు. దానిమీద కూర్చోమన్నారు వివేకా నందులను. "నీవెవరు? నేను ఎప్పుడూ నిన్ను చూడలేదే? సరే ఈ చిన్న చాప మీద కూర్చో. నేను తినడానికి ఇస్తాను" అన్నారు. వివేకానందులు బదులుగా "మీరు నాకు ఇదంతా ఎందుకు చేస్తున్నారు?" అని ప్రశ్నించారు విస్తుపోతూ. వచ్చినవారు కొన్ని పూరీలు, తీపి పదార్థాలు ఇచ్చి తినమన్నారు. వివేకానందుల కళ్లు చెమర్చాయి.

“అమ్మా ఎందుకు ఇలా చేశావమ్మా” అని అడిగితే తల్లి నాకు ఈ ఆహారం ఇప్పించింది. జరుగుచున్నదేదో మీరు చూడండి అన్నారు వివేకానందులు. కాని ఆ వ్యక్తి “నాకు మిఠాయి అంగడి ఉంది. మధ్యాహ్నం ఒంటిగంట మూడు గంటల మధ్య నేను ఇంటికి వెళ్లి కొంత సమయం విశ్రాంతి తీసుకొంటాను. ఈ దినము నేను నిద్రపోయి నపుడు ఒక కల కన్నాను. అందు ఒక స్టేషను, మిమ్ములను చూశాను. వెంటనే ఒక శబ్దం వినిపించింది. శబ్దం మూడుమార్లు వినిపించింది. ఇది కల కాదనిపించింది. “నా భక్తుడొకడు ఆకలితో ఉన్నాడ”నే మాట వినిపించింది. వెంటనే పూరీలు, మిఠాయిలు తీసుకొని స్టేషనుకు వచ్చి మిమ్ము చూశాను” అని ఆ వ్యక్తి వివేకానందులతో అన్నాడు. శ్రీ వివేకానందులకే ఈ సంఘటన గురించి ప్రస్తావించి “నాకు ఎన్నో సందేహాలుండేవి. శ్రీరామకృష్ణులవారి సన్నిధిలో మెలిగినందువల్ల అత్యంత నమ్మకం కల్గింది. అయినా కొన్ని సందేహాలు తీరనే లేదు. ఒక వ్యాపారవేత్తగా ఈశ్వరుడు వచ్చాడు. నాకు నమ్మకం లేదనే పనులు ఇక నేను చేయను అన్నారు.

ఈ వ్యాపారవేత్తను సృష్టించి పంపిందెవరు? అని మనం ప్రశ్నించ వచ్చు. కాని సమాధానం దొరకదు. కనుకనే శ్రీ భగవాన్ “గురుకృపను ఎవరూ అర్థం చేసుకోలేరు” అన్నారు. మనం ఒక పనిలో విజయం సాధిస్తే అది మన ఘనతే అని భావిస్తాము. కాని “అది నీ ఘనత కాదు. ఫలం ఈశ్వరుడే ప్రసాదించాడు” అని భగవాన్ అంటారు. ఒకమారు అపజయం కల్గవచ్చు. దానికి కారణం తెలియదు. అంతా భగవంతుని సంకల్పమేయని స్వీకరించాలి. సకల పరిస్థితుల్లో గురువు మనకు తోడుంటాడు అనే నమ్మకంతో జీవించాలి. ఒకడు భగవంతుని ప్రార్థిస్తాడు ఇట్లాగ: “నేను ఎప్పుడయినా కష్టాలలో వున్నప్పుడు నాకు తోడుగా ఉండు. నాకు సహాయంగా ఉండు” తర్వాత అతను చనిపోయాడు. భగవంతుని కలుసుకొన్నాడు. భగవంతుడు నీవు నన్ను ఇట్లాగ ప్రార్థించావు. కనుకనే నీకు తోడుగా, నీ చేయి పట్టుకొని

నడిపించాను జీవితమంతా. భూమిపై మనమిద్దరము నడిచి వెళ్లినట్లు ఆనవాళ్లు కనబడతాయి. ఆ ఆనవాళ్లే నాలుగు పాదాలు. అన్నాడు భగవంతుడు. భక్తుడు ఆనవాళ్లు అయిన నాలుగు పాదాలను చూస్తున్నప్పుడు కొన్నిచోట్ల రెండుపాదాలే కనిపించాయి. అపుడతను ''ఓ భగవంతుడా! ఎపుడు నేను కష్టాలలో ఉన్నానో అపుడే నన్ను వదలేశావు. అందువల్లనే కేవలం రెండు పాదాలే కన్పించాయి. నీవు నన్ను కనికరించ లేదు. నా చేయి పట్టుకొని నడిపించలేదు అన్నాడు. ఆ మాటలకి బదులిస్తూ భగవంతుడు ''చూడు భక్తా! నీవు నాతో నడవలేదు. నేను నిన్ను నా భుజాలపై మోసుకొని నడిచాను. నిన్ను ఆ కష్ట సమయంలో నడవనీయలేదు'' అన్నాడు.

అట్లాగే మనం గుర్తించినా గుర్తించకపోయినా, భగవంతుడు మనలను కాపాడుతూనే ఉంటాడు. మనము ఏది చేయాలో దానిని సక్రమంగా చేయాలి ఎట్టి లోపాలు లేకుండా చేయాలి. అలాగ చేసినట్లయితే మనము భగవంతుని చేతుల్లో ఒక పరికరము అని మరచి పోరాదు. జయాపజయాలు దైవాదీనాలని స్వీకరించాలి. ఏదీ మనం ఆశించినట్లు జరుగదు. సకల పరిస్థితుల మధ్య మనం జీవించడం నేర్చుకోవాలి. మన సంతానంతో సహా ఏదీ మన ఆస్తి అని భావించరాదు. అది భగవంతుడిచ్చిన కర్తవ్యంగా భావించి సంతానాన్ని పెంచి పెద్ద చేయాలి. మన స్వంతమని భావిస్తేనే సమస్యలు పుడతాయి. సంతానంలో ఆడపిల్లలు, మగపిల్లలు ఉంటారు. అందరూ సమానమే. మహా కవి కాళిదాసు పుత్రిక ధనంతో సమానం అంటారు. పుత్రికను సరి అయిన సమయంలో సరి అయినవానికి తిరిగి ఇవ్వవలసిందే యని అంటారు. ఆమె మరొకరి సొత్తు, సంపద. కనుకనే ఆమెను ఆడపిల్ల అన్నారు. ఆంగ్ల సామెత ఒకటున్నది. ఆ సామెత చెప్పేదేమిటంటే: ''అమ్మాయి జీవితంలో ఎప్పటికీ అమ్మాయియే. అబ్బాయి వివాహం వరకే అబ్బాయి'' అని. ఇలాంటివి విచిత్రంగా ఉంటాయి. ప్రతి ఒక్కరు వారి క్షేమాన్ని వారే చూచుకోవాలి. ఎవరి వద్ద నుండి ఏదీ

ఆశించకూడదు. ఏదో తక్కువ అయితేనే ఒకరి నుండి దానిని ఆశిస్తాము. అటువంటి ఆశలే నిరాశా నిస్పృహలను కల్గజేస్తాయి. మన మీద మనమే ఆధారపడాలి. ఒకరిని అర్థం చేసుకోవాలంటే మొదట మనలను అర్థం చేసుకోవాలి.

ఆత్మారామో మహాభాగో
మాత్రో ముక్తిర్భవ.

రాముడు ఆత్మారాముడు. తనలో తాను రమించి యుంటాడు. ఆనందం బాహ్యం నుండి ఆశించనివాడు. ఆనందం తనలోనే ఉన్నదని భావించేవాడు.

విహాయకామాన్ యస్సర్వాన్
పుమాశ్చ్రరతి నిస్పృహః
నిర్మమో నిరహంకార స్సశాంతి
మదిగచ్ఛతి ॥ (భ.గీ. 2-11)

స్థితప్రజ్ఞుడు ఎవ్వరు? ఎవరు ఎటువంటి సహాయమును ఆశించక, ఇతరుల నుండి ఏదీ ఆశించక ఉండేవాడే స్థితప్రజ్ఞుడు. అతడే శాంతిని పొందుచున్నాడని శ్రీకృష్ణభగవానుని మాట.

మన నిత్య జీవితంలో ఇట్టివి సాధారణంగా చూస్తూంటాము. ఎవరైనా అడగనంతవరకు ఎంతో కొంత సహాయము చేస్తాము. అడుగు తారని తెలిస్తే అతని నుండి తప్పించుకొని తొలగిపోతాము. సన్యాసులు, యోగులు ఎవరిని ఏమీ యాచించరు. వచ్చిన భక్తులు ఫలములను అర్పిస్తే వాటిని అందరికీ ఇస్తారు. అడగని అట్టి వారికి వెంటనే ఏదో కొంత ఇస్తాము. చేసినవానికి అందు ఒక సంతృప్తి కలుగు తుంది. ఒక మామూలు మనిషికే ఇట్లుంటే ఇక జ్ఞానుల సంగతి వర్ణించ లేము. స్థితప్రజ్ఞుడు దేనినీ పట్టించుకోక తనలో తానుంటాడు. సదా భగవంతుని స్మరణలో వుంటాడు. అంటే ఆత్మనిష్ఠలో వుంటాడు.

మన సమస్యంతా మనకు కావలసిన దానిని బాహ్యంలో వెదకుతాము. బాహ్యం నుండి లభించేవి మనకు సమస్యలనే ఇస్తాయి. కనుక జ్ఞానుల, యోగులతో సాంగత్యము ఎంతో ఆనందాన్నిస్తుంది.

స్వాతంత్ర్యమంటే ఏమిటి? స్వేచ్ఛగా ఉండగలగటమే స్వాతంత్ర్యము. మనందరికీ స్వేచ్ఛ కావాలి. స్వేచ్ఛ అంటే మన ఇష్ట ప్రకారం చేసుకోవటం కాదు అని శ్రీ భగవాన్ అంటారు. భగవంతునికి సంపూర్ణంగా శరణొందిననే ఆ స్వేచ్ఛ కల్గుతుంది. నా కర్తృత్వము ఏమీ లేద అంతా భగవదేచ్ఛ అనీ, కేవలం నేను భగవంతుని చేతిలో ఒక పరికరమును మాత్రమే అనే భావముంటే ఏదీ బరువనిపించదు. ఎట్టి ఫలితాలను ఆశించక మన ధర్మాన్ని మనం నిర్వర్తించాలి. అంతేగాక, "నాకు నీపై సదా భక్తి కలిగియుండాలి" అట్టి భక్తితో నాకు ఏదీ భారమనిపించదు, నా ధర్మాన్ని చక్కగా నిర్వర్తించగలను. ఆ భక్తిని నీ అనుగ్రహవ లనే పొందగలను. నన్ను నీ అనుగ్రహంతో బంధించు. అప్పుడే నాకు స్వేచ్ఛ" అని ప్రార్థించాలి. సదాచారులతో సాంగత్యమే మనస్సు పరిశుద్ధమవుతుంది. కాని వారితో సాంగత్యము తగదు. కనుక సత్సంగం ఎంతో ముఖ్యం, అవసరం కూడా. శంకరులు అందుకనే ఇట్లాగ చెప్పారు:

సత్సంగత్వే నిస్సంగత్వం - నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చలచిత్తమ్ - నిశ్చలచిత్తే జీవన్ముక్తి ॥

ఇది జ్ఞప్తికి తెచ్చుకొంటే చాలు శాంతి కలుగుతుంది. అపుడు కర్మలు కూడా కౌశలంగా చేయగల్గుతాము. ఒక తండ్రిగా, తల్లిగా, కుమారునిగా ఎవరి ధర్మాలు వారు ఎట్టి ఫలితాలను ఆశించకుండా చేయాలి. ఫలితాలు ఎట్టివైనా మనస్సు శాంతిగా ఉంటుంది. భగవంతుని అనుగ్రహం వలనే మనస్సు సత్సంగంలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

అరుణాచల శివ! అరుణాచల శివ! అరుణాచల శివ!

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# భారతీ విశ్వరూపుల వివాహం

ఆంగ్ల మూలం: మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: పింగళి సూర్యసుందరం

సోనా నదీతీరాన గల ఒక చిన్న గ్రామంలో ఒక బ్రాహ్మణుడుండే వాడు. అతని ఏకైక పుత్రిక భారతి అందరికీ కన్నుల పండుగ. తండ్రి శిక్షణలో అన్ని శాస్త్రాలనూ క్షుణ్ణంగా నేర్చింది. రూపవతిగా, విద్వన్మణిగా, ఆమె ఖ్యాతి దక్షిణాన నర్మదానదీ తీరానగల మాహిష్మతి వరకూ ప్రాకింది. ఆ ఊళ్లో, విద్యాభ్యాసం ముగిసింతరువాత, మీమాంస శాస్త్రవేత్తగా ప్రసిద్ధుడైన విశ్వరూపుడుండేవాడు. విశ్వరూపుని సంపదా, విద్వత్తూ భారతి చెవిన కూడా పడ్డాయి. తాము ఒకరికొకరు నిశ్చయింపబడిన వారమని వారిరువురికీ అనిపించినా, పెద్దలకీ విషయం చెప్పటానికీ భయపడ్డారు. ఒకరికొరకొకరు పరితపింపసాగారు.

కుమారునిలో వచ్చిన మార్పును కనిపెట్టిన తండ్రి, హిమమిత్రుడు తనయునితో, ''నాయనా, నీవేమిటి అదొకలాగ ఉన్నావు. వేదాలను వల్లెవేయటంలో, క్రతువులను చేయటంలో అశ్రద్ధ చూపుతున్నావు. నిన్నేదైనా వేధిస్తూంటే నాతో నిర్భయంగా చెప్పు. ఎదిగిన కొడుకుకి తండ్రి స్నేహితుని వంటి వాడని అంటారు. మీ అమ్మ కూడా నీ గురించి బాధపడుతోంది. సంగతేమిటో కనుక్కోమని నాకు చెప్పింది. చెప్పు నాయనా, ఏమిటి విశేషం?'' అన్నాడు.

''మీ అక్కరకు కృతజ్ఞుడను. నేను పుట్టినప్పటి నుండీ మీరూ, అమ్మా నా పట్ల ఎంతో ప్రేమానురాగాలు చూపారు. ఆ విషయంలో నాకే లోటూ రాలేదు. మనకి ఆస్తిపాస్తులు కొదవా లేదు. తర్కశాస్త్రంలో నన్ను మించిన పండితుడు ఇంత వరకూ తారసిల్లలేదు. క్రమాన్ని తప్పి నేనెన్నడూ ప్రవర్తించలేదు. కాని నన్నొక విషయం వేధిస్తోంది. ఈ

విషయం మాట్లాడటం కొంత ఇబ్బందే అయినా మీ అనుమతితో చెప్తాను.

“శాస్త్రాల ప్రకారం, జీవితంలో రెండవ ఆశ్రమాన్ని చేరుకున్నవాడు యజ్ఞయాగాదులను చేయటానికి అర్హుడవాలంటే, అనువైన ధర్మపత్నిని సంపాదించుకోవాలి. మన కులధర్మాన్ని పాటించాలంటే నేనొక ధర్మ పత్నిని ఎన్నుకోవాలి. అత్యంత సౌందర్యవతి, విదుసి, సచ్ఛీల, సోనాపురి వాసి, విష్ణుమిత్రుని కుమార్తె గురించి విన్నాను. ఆ సద్బ్రాహ్మణునికి కబురంపి తన అనుంగుబిడ్డకు నన్ను తగిన వరునిగా అంగీకరిస్తాడేమో కనుక్కోండి. మీ ప్రశ్నకు నేను సాహసించి ఈ విధంగా సమాధానమిచ్చి నందుకు మన్నించండి”.

విషయం గ్రహించిన హిమమిత్రుడు నవ్వుకుంటూ, భార్యను సంప్రదించటానికి లోపలికి వెళ్లాడు. సంబంధం నిశ్చయించుకోవ టానికి, ఇద్దరు మధ్యవర్తులను సోనాపురికి వెంటనే పంపాడు. ఆ ఊరు చేరి, ప్రయాణబడలిక తీరకుండానే వారు విష్ణు మిత్రునికి సందేశాన్నిట్లా తెలిపారు. “మా ప్రభువు హిమమిత్రుడు, తమకు తన అభివాదములందజేయమన్నారు. వారు తమ కుమారుడు విశ్వ రూపునకు మీ కుమార్తె భారతిని వధువుగా కోరుతున్నారు. వారిద్దరూ అన్ని విధాలా అనుకూల దంపతులని మా అభిప్రాయం. ఈ ప్రతిపాదనకు మీరేమంటారు.”

“మహనీయులారా! ప్రతిపాదనకు సంతోషం. సాధారణంగా, ఆడపిల్ల తల్లిదండ్రులే సంబంధాలను వెతుక్కుంటూంటారు. మీరు నాకాశ్రమను తప్పించారు. మీరు సేదతీర్చుకొని, విశ్రమించండి. ఈలోగా నేను నా భార్యతో విషయాన్ని మాట్లాడుతాను. నా మట్టుకు నాకీ సంబంధమిష్టమే. కాని ఆడపిల్ల మనస్సు తల్లికే బాగా తెలుస్తుంది కదా” అంటూ భార్యను వెతుక్కుంటూ విష్ణుమిత్రుడు వెళ్లాడు.

ఆమె కొంచెం అనుమానపు మనస్తత్వం కలది. పైగా, కుమార్తె భవిత్వమంటె ఎక్కువ అక్కర కూడాను. కొంత సందేహిస్తూనే, "వీళ్లెవరో దూరదేశంనుంచి వస్తున్నారు. మనకి వరుని గురించి గాని, అతని తల్లిదండ్రులగురించి గాని, వారి ఆస్తిపాస్తులను గురించి గాని ఏమీ తెలియదాయె. నా బిడ్డ కలకాలం సుఖంగా ఉండటమే నేను కోరుకొనేది. శాస్త్రాల ప్రకారం వరుని కుటుంబ సంప్రదాయం, శీలం, వయస్సు, రూపం, విద్య, సంపదా, పెంపకం - గురించి తెలిసికోవాలి. ఇతని విషయంలో మనకి తెలిసిన వివరాలేమిటి?"

"వరునిరూపం వధువుకి, అతని ఆస్తి, తల్లికి, అతని విద్యాసంపద తండ్రికి ప్రధానాలని నాకు తెలుసు. కాబట్టి నీ బిడ్డను గురించిన నీ ఆందోళన నాకర్థమయింది. ఈ కుటుంబం గురించి మనకి ఎక్కువగా తెలియదు, నిజమే. కాని, విశ్వరూపుడు కుమారిలభట్టునికి చాలా ప్రియ మైన శిష్యుడు. అతని ఆస్తిపాస్తులకంటె నాకిదే ముఖ్యం. విద్యా సంపదని ఏ దొంగలూ, ఉంపుడుకత్తెలూ అపహరించలేరు. డబ్బునీ, ఆస్తినీ బంధువులూ, ఇరుగుపొరుగువారూ, ప్రభువులూ ఎప్పుడూ ఆశిస్తూనే ఉంటారు. కాని విద్వత్తు ఉన్న వాణ్ణి అందరూ గౌరవిస్తారు. పెళ్లియీడు వచ్చిన ఆడపిల్లని ఇంట్లో ఉంచుకోవటం అంత మంచిది కాదు."

అయిష్టంగానే విష్ణుమిత్రుని భార్య ఒప్పుకొంది. అంత తేలికగా వదలటం ఇష్టంలేక, పై చెయ్యి తనదే కావాలన్న ఉద్దేశంతో, "మీ మాటలకేం లెండి. అమ్మాయి భారతి ఏమంటుందో తెలిసికొందాం. తనకి ఇష్టమైతే నాకూ ఇష్టమే" నన్నది.

స్వభావ సిద్ధంగానూ, పెంపకప్రభావం వల్లనూ, వినయసంపన్నురా లైన భారతి - అంతా తానుకోరినట్లే జరుగనున్నదని తెలిసి సంతోషిం చింది. తన ఇష్టదైవానికి మ్రొక్కుకుంటూ, తనకీ సంబంధమిష్టమేనని

చెప్పింది. అంతేకాక, తన జ్యోతిష్యశాస్త్రజ్ఞానంతో అప్పటికి రెండు వారాల తరువాత గల ముహూర్తానికే వివాహం జరగాలని నిర్ణయించింది.

భారతి నిర్ణయం విన్న తరవాత విశ్వరూపుడు కూడ మహదానంద భరితుడయ్యాడు. అతని కలలు ఫలింపనున్నాయి. ఇక విరహతాపాలంటూ లేవు! ముహూర్తం వేళకి తల్లిదండ్రులతో, పరివారంతో తరలి వెళ్లాడు. గర్వంతో అతని ముఖం ప్రకాశించింది. భారతని పొందగలనన్న తలంపుతో అతని మనస్సు ఉప్పొంగిపోయింది. తన ఆత్రుతని ఇట్లా సమర్థించుకొన్నాడు. హిమవంతుని తనయను పొందబోతున్నాన్న ఆత్రం జితేంద్రియుడైన శివుని మాత్రం వేధించలేదా? తానో, అతిలోక మనోహరి అయిన భారతికి వశుడైన సామాన్యుడు మాత్రమే.

సోనానదీ తీరానికి వరుని రాకతో, ఇరువైపుల బంధుమిత్రుల ఆనందోత్సాహాలకి మేరలేకపోయింది. పరాచికాలు, పరస్పర సుహృద్భావ ప్రకటనలూ నిరంతరం కొనసాగాయి. హిమమిత్రుడు, విష్ణుమిత్రుడు తమతమ అదృష్టానికి పొంగిపోయారు. ఆకాశం బాణాసంచాలతో దేదీప్యమానమయింది. భజంత్రీల స్వరఝుంకారాలు దిక్కులంతా వ్యాపించాయి. వేదమంత్రఘోషే వాతావరణాన్ని పునీతం చేసింది. భారతీ విశ్వరూపుల ఏకమయ్యారు. ఎంతదాచుకుందామన్నా తగని ఆనదం వారి ముఖాలలో బయటపడి నాట్యమాడింది. అగ్నిహోత్రం చుట్టూ మూడుసార్లు తిరిగి తమ అనురాగానికి శాశ్వతమైన బంధాన్ని వేసుకొన్నారు. మిత్రులవటానికి కేవలం ఏడడుగులు కలిసి వేస్తే చాలునంటారు. నిస్స్వనాలే అయినా వారి హృదయాంతరాళాలలో ధ్వనించిన ప్రమాణాలని ఆలకించాడు అగ్నిదేవుడు. వివాహమంటపంలోని విద్వాంసులకు ఆ వధూవరుల శబ్దార్థాలవలె ఒకరికొకరు సరిపోయినట్లు కనబడ్డారు!

బంధువులూ, మిత్రులూ లభించిన కాన్కలతో తిరిగి వెళ్లిపోయారు. నూతన వధూవరులు వెళ్లే రోజుకూడ వచ్చింది. వధువు తల్లిదండ్రుల కెప్పుడూ ఇది క్లిష్టమయిన సమయమే. శేషజీవితాన్ని భర్తతో గడపటానికి అత్తవారింటికి వెళ్లేది వధువే కదా ఎప్పుడూనూ! గద్గద కంఠంతో అల్లునితో భారతి తల్లిదండ్రులన్నారు "బరువెక్కిన మనస్సులతో మా చిన్నారిని నీకు అప్పగిస్తున్నాం నాయనా. తన ఇష్టం వచ్చినట్లే ఆటపాట లతో ఇన్నాళ్లూ గడిచాయి. మా అమ్మాయికి ఎంతో సున్నితమైన మనస్సు కలది, విమర్శకి తాళలేదు. ఇంటిపనులు మేము నేర్పలేదు - ఇది ఒక లోపంగానే నీకు కనబడవచ్చు. మీ అమ్మగారిని కాస్త ఓపిక పట్టమనీ తన కన్నబిడ్డవలె చూచుకోమని చెప్పు. అమ్మాయిని ప్రేమాను రాగాలతో చూచుకొని మంచి గృహిణి అయ్యేట్టు నీవే తీర్చిదిద్దాలి. ఒక అన్నవలె ఆమె తప్పులనన్నిటినీ మన్నించు ఒక స్నేహితుని వలె ఆమెకన్నీటిలోనూ మార్గదర్శకత్వం వహించు. ఎంతో మెత్తనిదనీ, ప్రేమ పాత్రురాలనీ నీవే గ్రహిస్తావు".

పుత్రిక వంక తిరిగి "అమ్మా భారతీ - మమ్మల్ని విడిచి నీ భర్తతో అత్తవారింటికి వెళ్లవలసిన సమయం వచ్చింది. అక్కడ మర్యాదగా మసలుకొంటే నీకేకాక మాకు కూడా మంచిపేరు వస్తుంది. నీవింకా పసిపిల్లని కావనీ, నీవు జీవితంలో ఇంకొక దశలోకి అడుగుపెట్టుతున్నా వని, నీకే కాదు మాకు కూడా ఇంకా బాగా నమ్మకం కుదరటం లేదు. తల్లిదండ్రులలాగ అందరూ అన్ని విషయాలు సరిపుచ్చుకొంటారని అనుకోకు. ఇప్పుడు నీవు ధరించవలసిన పాత్ర కొత్తది కష్టమైనది. భార్యలందరూ అవలంబించవలసిన ప్రవర్తన ఒకటి ఉంది. ఆ ఆచారం ప్రకారమే నీవూ నడుచుకో నీ భర్త కంటె ముందు నీవెప్పుడూ భోజనం చేయకు ఆయన చెంత లేనప్పుడు పువ్వులతో, నగలతో సింగారించుకోకు. ఆయన కోపంగా ఉన్నప్పుడు శాంతం వహించు.

నీ భర్త ఎదుట క్రొత్తవారి కళ్లల్లోకి సూటిగా ఎప్పుడూ చూసి మాట్లాడక - తనులేనప్పుడు కూడా నీవు అట్లానే చేస్తావని ఆయనకి అనిపించ వచ్చు. ఆయన బయటనుండి తిరిగి రాగానే చల్లని మంచినీళ్లను, ఫలహారాన్నీ ఇచ్చి సేదతీర్చు. భర్త అవసరాలను తీర్చటం కన్నా పతివ్రతకి సంతృప్తికరమైనదేదీ లేదు. ఇరుగు పొరుగు వారితో పిచ్చాపాటి కబుర్లు చెప్తూ కాలం వృథా చేయకు. నీ అత్తమామలను నీ తల్లిదండ్రులులాగా, నీ భర్త అన్నదమ్ములను నీ సోదరులులాగా భావించు.''

విష్ణుమిత్రుడు కుమార్తెను హృదయానికి హత్తుకొని కంట తడిపెట్టుతూ మెల్లగా అన్నాడు ''అమ్మా! నేనూ మీ అమ్మా ఈ విషయాలను నీకు చెప్పినందుకు ఏమీ అనుకోకు. ఇవన్నీ నీకు తెలుసు. మన ఆచారాలూ, విదులూ నీకు తెలిసినవే. నిన్ను చూచి మేమెప్పుడూ గర్విస్తూంటాం. ఈ నియమాలు వధువును కొంచెపరచటానికి ఏర్పడినావు కావు. భర్త ఇంట్లో సామరస్యం నెలకొల్పటానికి ఏర్పడినవే. నిజానికి తనపట్ల భార్య ఎంత అనురాగంతో ఉంటుందో, యోగ్యుడైన భర్తకూడా భార్యపట్ల అట్లాగే ఉంటాడు. ఈ నియమాలన్నీ, భార్య కొత్త యింట్లో కలసిపోవటానికి వీలు కల్పించేవే. భార్య తక్కువదన్న ఉద్దేశమే లేదు వీటికీ కొన్ని కుటుంబాలలో మగవారిని కంటె ఆడవాళ్లనే ఎక్కువ గౌరవిస్తారు. ఈ మాత్రం నీవు అర్థం చేసుకోగలవనే అనుకుంటాను''.

తెచ్చికోలు ధైర్యంతో భారతి అన్నది ''నా కర్థమయింది నాన్నా'' సెలవుతీసుకుంటూ ఆయనకి పాదాభివందనం చేసినప్పుడు ఆమె కంటనీరు జాలువారి ఆ పాదాలకభిషేకం చేసింది. నూతనవధువే గొప్ప విద్వాంసురాలనీ, తన భర్తకీ ఆచార్యవర్యునికీ జరిగే వాగ్వివాదంలో తీర్పరి అనీ ఎవరు ఊహించగలరు. *(సశేషం)*

- రచయిత: హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagawan)

ఆంగ్లమూలం: సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## పరోక్షమయిన ఉపశమనం

శ్రీ భగవాన్ భక్తులయిన శ్రీ మహదేవ అయ్యర్, మద్రాసులో, ఒక నెలరోజుల నుండీ ఎక్కిళ్ళతో బాధపడుతున్నారు. తన తండ్రి గారిని యీ బాధనుండీ ఉపశమనం కల్పించమని వేడుకుంటూ వారి కుమార్తె శ్రీ భగవాన్‌కు లేఖ రాసింది. జాబు అందగానే ఎండబెట్టిన అల్లపు పొడీ, బెల్లమూ కలిపి ముద్దచేసుకుని ముందుగా తీసుకుంటే ఎక్కిళ్ళు వెంటనే తగ్గిపోతాయని తెలుపుతూ జవాబు రాయమని నన్ను ఆదేశించారు శ్రీ భగవాన్.

తన పక్కనే వున్న పరిచారకుడు మాధవస్వామి వైపు చూస్తూ, "మన వద్ద యింతకు తయారు చేసిన మందుండాలి చూడగలవా?" అని సూచించారు. మాధవస్వామి వెంటనే ఆ మందును పట్టుకు వచ్చాడు. శ్రీ భగవాన్ కొంచెము తన నోట్లో వేసుకుని, మిగిలినది తన చుట్టూ వున్న భక్తులకు పంచిపెట్టారు.

జవాబు సాయంకాలపు టపాకే అందేటట్లు రాయమని నాకు మళ్ళీ చెప్పారు శ్రీ భగవాన్. నేను, "ఇంకెందుకు భగవాన్, మహదేవన్‌కు తగ్గి పోయాయి అప్పుడే", అన్నాను నవ్వుతూ. శ్రీ భగవాన్ కూడా హాయిగా నవ్వారు.

నేను ఆశ్రమం ఆఫీసునుండి శ్రీ మహదేవ అయ్యర్‌కు జాబు వ్రాశాను. కానీ, మరుసటి రోజు తపాలోనే వాళ్ళమ్మాయి నుండీ మళ్ళీ ఉత్తరం వచ్చింది. వాళ్ళ నాన్న గారికి, అంతకు ముందు రోజు, సరిగ్గా ఒంటి గంటకు ఎక్కిళ్ళు ఆగిపోయాయని. సరిగ్గా ఆ సమయానికే శ్రీ

భగవాన్ బెల్లపు మందు నోట్లో వేసుకున్నారు. తమిళంలో ఒక సామెత వుంది: లాంబాడీ ఆమె భర్త మందు వేసుకున్నాడు కానీ ప్రసవమయ్యింది ఆమెకు!

శ్రీ భగవాన్ సమత్వ భావం చాలా నిక్కచ్చిగా వుండేది. ఇతరులకు పంచిపెట్టకుండా తనేమీ స్వీకరించే వారు కాదు. మద్రాసు భక్తునికి పంపించే ముందు రుచి చూడడంతో ఆ మందును పవిత్రమయిన ప్రసాదంగా మార్చి వేశారు. ఆయన ఎల్లప్పుడూ చెప్పేది ఒక్కటే: "ఏదైనా నాకు మంచిదయితే అది అందరికీ కూడా మంచిదే అవుతుంది" ఇలా అంటూ పదార్థాలన్నీ అందరికీ పంచి పెడతారు.

అద్భుతాలనూ, అపూర్వ విశేషాలనూ శ్రీ భగవాన్ ప్రోత్సహించే వారు కాదు. కానీ వారి భక్తులు అసాధారణమయిన సన్నివేశాలనేకం ప్రత్యక్షంగా అనుభవించేవాళ్ళు. (సశేషం)

రచయిత హైదరాబాదు రమణకేంద్రంలో భక్తులు

## రచనలకు ఆహ్వానం

శ్రీ రమణజ్యోతిలో ప్రచురణార్థం రచనలను ఆహ్వానిస్తున్నాం. రచనలు వ్యవహారిక భాషలో ఉండాలి. భగవాన్ శ్రీరమణ మహర్షికి సంబంధించిన గద్య/పద్య/గేయ రూపాలలో 2 లేక 3 ఏ4 పేజీలకు పరిమితమైన స్వీయ రచనలుగా ఉండాలి. రచనలకు ఎట్టి పారితోషికము లభించదు. ప్రచురణకు అంగీకరింపబడని రచనలను తిరిగి పొందగోరువారు తగినంత పోస్టేజి (స్టాంపులు) అంటించబడి తమ అడ్రసు వ్రాయబడిన కవరును జత చేయాలి. రచయితలు తమ విద్యార్హతలు, వయస్సు, అడ్రసు, రచనా వ్యాసంగంలో తమ అనుభవం, తదితర వివరాలను క్లుప్తంగా తెలియపరచాలి.

# రామయోగి

- పామరాజు వెంకట లావణ్య రావు

అది ఒక ఆశ్రమం. ఒకనాడు ఒక వ్యక్తి తన కుటీరంలోకి ప్రవేశించ పోయాడు. కాని వెంటనే భయకంపితుడై ఆగిపోయాడు. కారణం ఒక నాగుపాము పడగ ఎత్తి అతనివైపు తీక్షణంగా చూస్తుండడమే. అప్పుడక్కడికి వచ్చాడు ఒక స్ఫురద్రూపి అయిన మరొక వ్యక్తి. తన రెండు చేతులను పైకెత్తి లోపలికి ప్రవేశించాడు. వెంటనే ఆ పాము తన తలను ఆయన పాదాల వద్ద వాల్చింది. ఆయన పాము తోకను నెమ్మదిగా నిమిరాడు. వెళ్ళిపోయిందా పాము. ఆయనే రామయోగి లేక యోగిరామయ్య. ఆ మొదటి వ్యక్తి భారతదేశమంతా పర్యటించి అనేక సిద్ధపురుషులను దర్శించి "భారతదేశంలో గుప్తాన్వేషణ (ఎ సీక్రెట్ సర్చ్ ఇన్) అనే గ్రంథాన్ని ఆంగ్లంలో రచించి రమణాశ్రమంలో నివాస మేర్పరుచుకొన్న పాశ్చాత్య పత్రికా రచయిత పాల్ బ్రంటన్. "మీకు భయం వెయ్యలేదా?" అడిగాడు పాల్‌బ్రంటన్. "నేను దేన్ని గురించి భయపడాలి? నేను ద్వేషరహితమై సకల ప్రాణులయందు ప్రేమ గల హృదయంతో పామును సమీపించాను" అని వ్రాసి చూపించారు, మౌనవ్రతం పాటిస్తున్న రామయోగి.

విద్యలు నేర్చుకొన్నప్పటికీ, చదువుకోనప్పటికీ, విజ్ఞానసంపన్నులైన వారిలో మాణిక్యం శ్రీ రామయోగి. కేవలం భక్తిశ్రద్ధలు, చిత్తశుద్ధి ఉంటే సాధన మార్గంలో అత్యుత్తమ ఫలితాల్ని సాధించవచ్చని తెలిపేదే యోగి రామయ్య జీవితం. రామయోగి అసలు పేరు రామిరెడ్డి. నెల్లూరుకు 15 కి.మీ. దూరంలో ఉన్న వేదాద్రి (నరశింహుల కొండ) సమీప గ్రామం అయిన మోపూరులో సంపన్న కుటుంబంలో పుణ్య దంపతులు

చేవూరి పిచ్చిరెడ్డి, రామమ్మగార్లకు తే 27.7.1895న జన్మించిన ఏకైక సంతానం రామిరెడ్డి. చిన్నతనంలోనే తండ్రి స్వర్గస్థుడయ్యాడు. కనుక రామిరెడ్డి తల్లితోపాటు అన్నారెడ్డి పాళెంలో మేనమామ ఇంట్లో పెరిగాడు. ఆయన చదువు పల్లెటూరి ప్రాథమిక పాఠశాలకే పరిమితం. చిన్నతనం నుంచి ఆయనకు పాఠ్యపుస్తకాలకంటే, భాగవత రామాయా ణాల మీద దృష్టి సారించారు. వాల్మీకి వలె తపస్సంపన్నుడు, కబీరు వలె వైరాగి కావలెనని ఆయన తపన. ఎప్పుడూ అలాంటి భావనతోనే ధ్యానంలో నిమగ్నుడయ్యేవాడు. పొలంగట్లు, తూములు ఆయనకు ధ్యానపీఠాలు. ఒక తూములో ధ్యానంలో ఉన్నప్పుడు తేలుకుట్టింది. ధ్యానం నుండి బయటకు వచ్చిన తర్వాత కుట్టిన చోట మంట పుడ్తుంటే ఏదో కుట్టింది కాబోలు, తేలే అయి ఉండవచ్చు అనుకోవడం తప్ప అతనికి ఏమీ తెలిసేది కాదు.

16 ఏండ్ల ప్రాయంలో తోటిమిత్రులతో కలసి లంకాదహనం నాటకం చూడడానికి నెల్లూరు వెళ్ళాడు. కాని మనస్సు అంగీకరించక తన టిక్కెట్టు వేరొకరికి ఇచ్చి, రైలు వంతెన తూర్పు వైపున ధ్యానంలో కూర్చున్నాడు. తెల్లవారి కబీరు స్ఫూర్తితో ఇంటికి వెళ్ళిపోయాడు. భగవంతుని కోసం తపిస్తూ, రామనామస్మరణ, ఈశ్వర చింతనతో గడిపే వాడు. ఆ చింతనే ఆయనకు గురువుని ప్రసాదించింది.

రామిరెడ్డి 19 సం॥ వయస్సులో, బాపట్ల బ్రహ్మానందతీర్థస్వామి నెల్లూరులో ఉన్నప్పుడు, వారిని కలుసుకొని మార్గనిర్దేశనం చేయమని వేడుకొన్నాడు. స్వామివారు ఆయనకు రామతారక మంత్రాన్ని ఉపదేశించి ప్రతిదినం అయిదువేలసార్లు జపించమన్నారు. "అంతకంటే ఎక్కువ చేస్తే ఏమౌవుతుంది?" అన్నాడు రామయ్య. "మంచిది" అన్నారు, స్వామివారు. తిరిగి రామయ్య "ఎప్పుడూ చేస్తూ

ఉంటేనో'' అన్నాడు. ''మరీ మంచిది అలాగే చేస్తూ ఉండు'' అన్నారు. గురువుగారు నిద్రలో తప్ప మిగిలిన సమయమంతా మంత్రాన్నే జపిస్తూ గడపసాగాడు రామయ్య. ఆత్మజిజ్ఞాస, వైరాగ్యం ఎక్కువై, ఐశ్వర్యం చుట్టూ ఉన్న బంధుమిత్ర పరివారజనం అంతా భ్రాంతిగా తోచి, సర్వాన్ని త్యజించి, దండకారణ్యంలాంటి ప్రశాంత ప్రదేశానికి పోయి తపస్సు చేసుకొందామని ఎవ్వరికీ చెప్పకుండా బయలుదేరాడు. దారిలో బాపట్లలో రైలు దిగి తన గురువుగారైన బ్రహ్మానందతీర్థుల వారిని దర్శించి, తన ఉద్దేశ్యం తెలిపాడు. వెంటనే గురువుగారు ''మీ తల్లిగారి అనుమతి తీసుకున్నావా?'' అన్నారు. ''లేదు'', అన్నాడు రామయ్య. ''అయితే తిరిగి మీ ఊరికి వెళ్ళి మీ తోటలో ఒక కుటీరం, నిర్మించుకొని, దాంట్లో సాధన చేసుకో, నేను అప్పుడప్పుడు వచ్చి చూస్తూ ఉంటాను'' ఆదేశమిచ్చారు గురువుగారు. రామిరెడ్డి తిరిగి తన ఊరికి వెళ్ళి గురువు ఆనతి ప్రకారం ఏకాతంగా సాత్వికాహారం తీసుకొంటూ సాధన చేశాడు. రోజూ రాత్రి 10 కి.మీ. నడిచి నరశింహకొండకు పోయి తపస్సు చేసి తెల్లవారి తిరిగి వచ్చేవాడు. ఆ ప్రాంతం అప్పట్లో క్రూర మృగాలకు ఆలవాలమైనప్పటికీ సర్వజీవులనూ సమానంగా ప్రేమించే హృదయం గల వాడైనందువల్ల క్రూరమృగాలు గాని, పాములుగాని ఆయనను బాధించలేదు. ఆయన తోటలో సన్నజాజి పొదకు దగ్గరగా ధ్యానం చేస్తుంటే, దగ్గరలో ఉన్న తేనెటీగల తుట్టెను గమనించి అవి కూడబెట్టుకున్న తేనెను మనుసులు దోచుకు పోకుండా కాపాలా కాసేవాడు.

తితిక్ష, చిత్తనిరోధం, సహనశీలత, నిష్కామ వృత్తి, సమభావం వంటి ఉత్కృష్ఠ గుణాలు ఆయనకు అబ్బినాయి. నాసికాగ్రంపైనా, భ్రుకుటి మధ్యన తీవ్రంగా దృష్టి కేంద్రీకరించడం వల్ల నాదబిందు కళాది

అనుభవాలు కలిగాయి. సూర్యచంద్రులు శ్రీరాముదు దర్శన మయ్యారు. అవి వస్తూ పోతూ ఉండేవి. నాసికాగ్ర దృష్టి, ధ్యానం వల్ల ఆ స్థానం నుండి జ్యోతిర్మయమైన సర్వచలనం బయలుదేరి శిరస్సులో లీనమైనట్లు అనిపించింది. అంతకు ముందు కన్పించిన రామ స్వరూపం అదృశ్యమై అంతటా జ్యోతి సముద్రం వ్యాపించింది. ఆ స్థితిలో దృక్కుదృశ్యం రెండూ లేక కేవలం పూర్ణమైన ఆత్మ మాత్రమే నిలచి ఉందని తోచింది. అహంకారం నశించింది. ధ్యానం చేస్తూంది నేను కాదని నేను అనేది కేవలం అహంకారానికి సాక్షి మాత్రమేనని, నేను నిజమైన ఆత్మ అని అదే తన నిజ స్వరూపమనీ గుర్తించాడు. ఆత్మపై నిరంతర ఏకాగ్రత వల్ల బాహ్య దృశ్యం తగ్గిపోయింది.

అప్పటినుంచీ బ్రహ్మనిష్ఠాపరులైన గురువుల దగ్గరికి వెళ్ళి తన అనుభవాలను పంచుకోవాలనిపించేది కాని ఆయనకు తారసపడ్డ గురువులందరూ కేవలం పుస్తకజ్ఞానం కలవారేగాని, ఆత్మను అనుభవించే బ్రహ్మ నిష్ఠాపరులు కారని తెలిసింది.

తన బాల్యంలో తీర్థయాత్రలు చేసేటప్పుడు అరుణాచలంలో రమణ మహర్షిని దర్శించినట్లు గుర్తొచ్చి, వారితో తెలుగులో సంభాషించ వచ్చునని తెలిసికొని రమణాశ్రమానికి వెళ్ళి భగవాన్ ముందు కూర్చుంటే వారు అంతర్ముఖులై ఉన్నట్లు గమనించాడు. తాను కూడా దృష్టిని లోపలికి మళ్ళించి ధ్యానంలో నిమగ్నుడైనాడు. అప్పుడు ఇదివరలో తనకు కల్గిన అనుభవమే కలిగి ఇతర వస్తువులు కన్పించక, దృక్‌దృశ్యాలు ఆత్మలో లీనమవుతాయని అభిప్రాయానికి వచ్చారు. తన అభిప్రాయం నిజమో కాదో తెలిసికోవాలని అక్కడికి వచ్చిన కావ్యకంఠ గణపతి మునిని అడిగితే దృక్, దృశ్యాలు వేరని ఒకటి అయ్యే అవకాశం లేదని జవాబు వచ్చింది. కాని రామిరెడ్డి తృప్తి

జెందక సహాయం కోసం భగవాన్ వైపు చూశాడు. వెంటనే భగవాన్ అందుకొని, మనస్సు అణిగినప్పుడు సమాధిస్థితిలో చూచేవాడు, చూపు, చూడబడే అన్నీ ఏకమవుతాయని రామిరెడ్డిని సమర్థించారు. అప్పుడే శ్రీ భగవాన్ శ్రీరమణులే తనకు సమర్థుడైన సద్గురువని నిర్ణయించి అరుణాచలంలో ఉండిపోవడానికి నిశ్చయించాడు. బూతగుహలో చాలాకాలం తపస్సు చేస్తూ ఉండిపోయాడు. భగవాన్ అనుగ్రహం ఆయనకు రామయోగిని చేసింది. రమణులకు సన్నిహిత భక్తుడైనాడు. భగవాన్‌తో పాటు అరుణాచలం కొండ ఎక్కి దిగేవాడు మురుగనార్ కోరికపై భగవాన్ ఉపదేశ ఉండియార్ (తమిళ ఉపదేశ సారం) రచిస్తే, యోగి రామయ్యకు తమిళం రానందున ఆయన ప్రార్థనపై భగవానులే తెలుగులో ఉపదేశసారాన్ని రచించారు. అట్లే ఉళ్లదు నార్పదు అనే తమిళ గ్రంథాన్ని కూడా రామయోగి కోసం భగవాన్ తెలుగులోకి అనువదించారు.

యోగిరామయ్య నిజంగానే యోగిగానే జీవించేవారు. 12 సంవత్సరాలు మౌనవ్రతం పాటించారు. ఒక్కపూటే భోజనం చేసేవారు. స్వయంపాకం చేసుకొనే వారు. కొంచెంగా ఆకుకూర వండుకొనేవారు. గుహలో సాధన చేసుకొంటూనో భగవాన్ ముందు గంటల తరబడి కూర్చుంటూనో ఉండేవారు. భగవాన్‌తో ఉండటానికి ఆయనకు ఆంక్షలు లేవు. ఎప్పుడైనా, ఎక్కడైనా భగవాన్‌తో రామయ్య ఉండొచ్చు. కార్తీక దీపం జరిగే రోజుల్లో కొన్ని సందేహాలు తీర్చుకోదలచి భగవాన్‌ను అనుమతి కోరాడు రామయ్య. భగవాన్ రాత్రి అయితే బాగుంటుందని అన్నారు. రాత్రి రామయ్య వెళ్ళేటప్పటికి తలుపులు మూసి ఉన్నందు చేత దోమలు కుట్టున్నా లెక్కచేయక వరండాలో పడుకొన్నాడు. 3 గంటల ప్రాంతంలో భగవాన్ ఎందుకో బయటికి వచ్చి చూస్తే

రామయ్య కన్పించాడు. వెంటనే ఆయనను లోపలికి పిలుచుకొని వెళ్ళి తాను పడుకొన్న చోటే పడుకోమన్నాడు. రాత్రి కొన్ని ప్రశ్నలకు రామయ్య సమాధానం పొందాడు. వాటిలో కొన్ని

ప్ర: నిర్వికల్ప సమాధి అంటే ఏమిటి.

జ: సంకల్పం లేనిదే నిర్వికల్పము

ప్ర: సమాధిలో బ్రహ్మభావం కూడా ఉండదా?

జ: భావం ఉంటే అది నిర్వికల్పం కాదు.

కొంతకాలం తర్వాత భగవాన్ అనుమతి తీసుకొని స్వగ్రామం వెళ్ళిపోయాడు రామయోగి. సంవత్సరంలో రెండుసార్లు రమణాశ్రమం వచ్చి వెళ్తుండేవాడు. పాలితీర్థం బాగు చేయడానికి, రమణతీర్థ నిర్మాణానికి, హాలు కట్టించడానికి, మరికొన్ని ఆశ్రమ కార్యాలకూ ఆర్థిక సహకారాన్ని అందించాడు. (సశేషం)

*(ఆధారాలు/సౌజన్యం: ఆంధ్రమహా యోగులు - ద్వితీయ భాగం డా॥ చి రామరాజు, శ్రీ రమణలీల (కృష్ణభిక్షు), సెల్ఫ్ రియలైజేషన్ (బి.వి. నరశింహస్వామి), అంతర్జాలము.*

## మనవి

రమణజ్యోతి పత్రికలో ప్రచురితమయ్యే రచనలలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు కేవలం రచయితల సొంతవి మాత్రమే. పత్రిక యాజమాన్యం, సంపాదక వర్గాలకు వీటితో ఎలాంటి సంబంధం లేదు.

# డా. కె. ఎస్. గారు

**(జనవరి 11 కె.ఎస్. గారి సంస్మరణ దినం సందర్భంగా ఈ వ్యాసం సమర్పిస్తున్నాం)**

(గత సంచిక తరువాయి) - గిద్దలూరు జయలక్ష్మి

కె.ఎస్. అంటే సింపతీ. మా బావగారి అమ్మాయి ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్, పిల్లవాడికి ఫిట్స్. ‘‘ఎల్లాంఒన్రు’ పుస్తకం శ్రీ భగవానులు మా పినమామగారు శ్రీ జిఎల్ఎన్ గార్ని తెలుగులోకి అనువాదం చేయవచ్చునే అంటే నాకు తమిళ్ రాదు, నేను చెయ్యను అని మా మామగారు అంటే ఒకనాటికి నీవే చేస్తావులే అన్నారని, ఆ తరువాత ఆ పుస్తకం మా పెదమామగారు శ్రీ సాంబశివరావుగారికి చిన్న స్వామి ఇవ్వటం జరిగింది. దాదాపు కొన్ని సంవత్సరాల 1988-89వ సం॥లో రామంతాపూర్‌లో వుండగా ఆ పుస్తకం వారికి కనబడింది. అప్పుడు భగవాన్ చెప్పిన సంగతి జ్ఞాపకం వచ్చి, అనువాదం మొదలెట్టారు, మా అత్తగారిది తిరువణ్ణమలై వెళ్ళే త్రోవలో వున్న పోలూరు. అందువల్ల ఆమెకి తమిళ్ బాగా వచ్చు. కాని ‘ఎల్లాం ఒన్రు’ పుస్తకంలో కొంత తమిళ్ అర్థం కాక, శ్రీ కె.ఎస్. గారి వద్దకు వచ్చి అర్థం కాని భాగం అడిగి అనువాదం చేస్తాము. వారు ఏ టైమ్‌కి రమ్మంటారో అడగ మన్నారు. మేము అడిగితే పెద్దవాళ్ళని మనం ఇబ్బంది పెట్టకూడదు. నేనే వస్తానంటే మేము తీసుకువెళ్ళాం. వారి అనువాదం పూర్తి అయిన తరువాత మా బావగారు పిల్లల చేత నమస్కారం చేయించారు. ఆ పిల్లల్ని చూచి కె.ఎస్. గారి మనసు తల్లడిల్లింది. శ్రీ భగవానుల స్పర్శ, అనుగ్రహం పొందిన కుటుంబంలో ఇటువంటి సమస్యలు ఎందు కిచ్చారో ఆ భగవాన్‌కే తెలియాలి అని కన్నీళ్ళ పర్యంతం అయ్యారు. కొంచెం మేలు ఏమిటంటే పూర్వజన్మ పుణ్యం వల్ల శ్రీ భగవాన్ అనుగ్రహం పొందిన భక్తుల ఇంటిలో జన్మించినందువల్ల ఆ పూర్వ

జన్మ సంచిత కర్మలుండవు అని కన్నీళ్ళతో సెలవిచ్చారు. 10 సం॥ల క్రితం పిల్లలిద్దరూ అరుణాచలనామస్మరణ, మననాదులతో శరీరం చాలించారు. ఇది ఒక విధంగా శ్రీ కె.ఎస్.గారి ఆశీస్సుల ప్రభావమని మా బావగారు తరుచు అనేవారు.

కె.ఎస్. అంటే సౌలభ్యం. మామూలుగా మన ఇళ్ళల్లో అయితే ఎవరైనా వస్తే మనం వుండము అనో, పడుకున్నారనో ఇంటికి ఎవరో వచ్చారనో చెబుతాము. కాని వారు శరీరంలో వుండగా శ్రీరమణ భక్తులు ఎప్పుడంటే అప్పుడే వెళ్ళి చూడటానికి అనుమతించారు. వారు స్పృహలో లేని 10 రోజులు కూడా కుటుంబ సభ్యులు కూడా అదే పద్ధతిలో వారి వద్ద నుంచుని అరుణాచల పారాయణకి అనుకూలంగా స్పందించారు.

కొన్ని విషయాలు వారికి తెలిసినా మనం చెబుతుంటే అప్పుడే మొదటిసారి వింటున్నట్లు, ఆహా అలాగా వెరీ గుడ్ ఇట్ ఈజ్ వెరీ నైస్ సో, ఇట్ వెంట్ ఆన్ వెరీ నైస్లీ అనేవారు. ఎప్పుడూ చిరు దరహాసంతో వుండేవారు. నేను కేంద్రం ప్రారంభించానని కాని, మాజీ ప్రెసిడెంట్‌ని అని గాని, ఎప్పుడూ ఎక్స్‌ప్రెస్ చేసేవారు కాదు. నేను మొదటిరోజు చూచిన అదే దరహాసం సత్సంగం జరిపిన 19 సం॥లు చూచాను.

కేంద్రం బిల్డింగ్ వద్దు. అప్పుడు మనీ చేరితే, దాని గురించి, మెయింటెనెన్స్ గురించి ఆలోచించుతూ వుంటే సాధన ఎగిరిపోతుంది అనేవారు. కాని శ్రీరమణులు వుండగా అప్పటి ప్రెసిడెంట్ శ్రీ టిఎన్‌వి గారు, శ్రీ ఎన్.బి. రెడ్డిగారు ఎప్పుడైనా, ఎవరైనా వచ్చి, మెడిటేషన్ చేసుకోటానికి వీలుగా వుంటుందని పదే పదే చెప్పగా అప్పుడు సరేనన్నారు. అప్పట్లో ఆంధ్రమహిళా సభలో జిఎస్ భవన్ ఖాళీ లేకపోతే వరండాలో సత్సంగము చేసుకునేవాళ్ళం.

పై కారణాల వల్ల కేంద్రం ఏర్పడటానికి ఒప్పుకునేవారు. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుగారి వద్దకు కె.ఎస్. గారితో శ్రీ ఏవిఆర్ గారు, పికెఆర్ గారు, మరికొందరు భక్తులు కలిసి వెళితే, మీరు శ్రమ పడి వచ్చారు, కబురుపెడితే నేనే వచ్చేవాడ్ని కదా! అని ట్విన్ సిటీస్‌లో ఎక్కడ కావాలన్నా స్థలం ఇస్తానన్నారు. కె.ఎస్.గారు ఇప్పటి స్థలం అడిగారు. అది డ్రైనేజీతో నిండి వుంది. అని ఇప్పటి ఎన్టీఆర్ స్టేడియం వున్న స్థలం ఇస్తానంటే, కె.ఎస్.గారు ఈ స్థలం వున్న సైడ్ అంతా ఆధ్యాత్మిక బెల్ట్ వున్నది. శంకరమఠం, న్యూ నల్లకంట రామాలయం, శివం అహోబిలమఠం, హరనాథ బాబా మందిరం, గురువాయూరప్ప గుడి వున్నాయి. ఈ సైడు ఆధ్యాత్మిక బెల్ట్ కనుక కేంద్రం ఇక్కడ పెడితేనే బాగుంటుందని నిర్ణయించామనగా నామినల్ రేట్‌కి ఈ స్థలం ఇస్తే శ్రీ మల్లయ్యగారు 2,3 సార్లు చదును చేయించారు. మేమందరం వచ్చి అరుణాచల శివ చెప్పేవాళ్ళం. ఈ విధంగా కె.ఎస్.గారు భక్తి అనే సిమెంటుతో శ్రద్ధ అనే కంకర వేసి రమణభక్తులకు ఫౌండేషన్ వేశారు. ఈ రోజు వారిని స్మరించటానికి ఈ అవకాశం శ్రీ భగవానులు కలిగించినందుకు వారికి మనసా నమస్కారం సమర్పిస్తున్నాను.

ఈ రోజుకి కె.ఎస్.గారు కేంద్రంలో వుండి నడిపిస్తున్నారనడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. కె.ఎస్. వున్నారని రుజువవుతున్నది. ఎంతో మంది వారి గురించి విని, వారిని చూడలేకపోయామని, వారున్న సమయంలో లేకపోయామని వారి ప్రసంగాలు ప్రత్యక్షంగా వినలేక పోయామని, బాధపడ్డారు. ఆ సమయంలో శ్రీ రాఘవందర్ గారి చలవ వల్ల ఈ సి.డి.ల రూపంలో వారి ప్రసంగాలు విని, వారిని చూచినట్లు, వారు కేంద్రంలో వున్నారని భావిస్తున్నారు.

శ్రీ టి. సత్యనారాయణ గారు తెలుగులో సి.డి. ప్రసంగాలు అనువాదం చేసిన శ్రీరమణజ్యోతిలో వస్తున్నాయి. ముందు తరాల వారికి తెలియజేయుట కోసం ముందు రికార్డు చేసి, తరువాత సిడిల రూపంలో శ్రీ రాఘవేందర్‌గారు తీసుకు రావటం జరిగింది.

రచయిత్రి హైదరాబాదు రమణకేంద్రంలో భక్తురాల్లు

# మోక్షం

- కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

మానవుడు దుఃఖించడానికి గల కారణం బయట లేదు. అహంకార రూపంలో మనలోపలే ఉంది. అహంకారం నశించే వరకూ మనిసికి దుఃఖము తప్పదు. తాత్కాలికంగా మాత్రమే మనిషి సుఖంగా ఉంటున్నాడు. అంటే దుఃఖం వాయిదా పడుతోంది అని అర్థం. దుఃఖం లేని స్థితిని పొందాలంటే మోక్షస్థితిని పొంది తీరవలసిందే. మనిషి యొక్క గమ్యం మోక్షమే. అంటే మిథ్యా నేను లో నుండి విడుదల అవడమే అని బోధించిన భగవాన్ రమణ మహర్షి మన కోసం మనందరికి మోక్షమార్గం వైపు మళ్ళించడానికి 1879 డిశంబరు 30న తమిళనాడు రాష్ట్రం లోని తిరుచ్చుళి అనే శివక్షేత్రంలో మానవరూపంలో అవతరించిన కారణజన్ములు.

డబ్బు, ఆరోగ్యం, అధికారం, కీర్తి ప్రతిష్ఠలు మొదలైనవి ఉంటే సుఖంగా, ఆనందంగా ఉండవచ్చని మనకి అనిపిస్తుంది. ఇవి అన్నీ ఉన్నవాళ్ళు లోకంలో చాలామంది ఉన్నారు. వారి వాళ్ళందరూ సుఖంగా ఉన్నారా? అంటే లేరు. మోక్షాన్ని పొందేవరకు సుఖం తెలియదని అర్థం. ఈ జనన మరణ ప్రవాహం నిండే విడుదలవడమే మోక్షం. భగవాన్‌కు తన 16వ సం॥లో మధురైలో ఆయన పినతండ్రిగారి ఇంటివద్ద మరొకనుభవం కలిగింది. అది ప్రత్యక్ష అనుభవం. నీకు మనిసికి అనే అభిమానం మనకు ఎంత సహజంగా ఉందో అంత సహజంగాను నీకు బ్రహ్మమును అనే అనుభవం భగవాన్‌కు మనకనుభవం ద్వారా కలిగింది.

హృదయంలో ఉన్న ఆనందాన్ని అందకుండా చేస్తున్న ఈ 'మిథ్యా నేను'ను తపస్సులో గుర్తించి దానిని సమూలంగా నాశనం చేసి అసలైన

